జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
సోమవారం 28 జూలై 2025 పేజీలు : 10





## సగరుల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు

సగరుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తానని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సగరుల జిల్లా కమిటీ ఎన్నికలలో  నూతన ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ తో పాటు కమిటీ సభ్యులను వారు పుష్ప గుచ్చాలతో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గంలో సగరులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని జిల్లా గ్రంథాలయ అధ్యక్షునిగా గోవర్ధన సాగర్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చీర్ల చందర్, పలువురు కౌన్సిలర్లను, నాయకులకు సముచిత స్థానాలు కల్పించి గౌరవిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.



## విద్యార్థినులకు అస్వస్థత

- నాగర్‌కర్నూల్ జ్యోతిబాపూలే గురుకులంలో111 మంది విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్
- కడుపునొప్పి, వాంతులతో అవస్థలు
- ప్రభుత్వ దవాఖానకు తరలింపు
- పోలీసుల అత్యుత్సాహంతో విద్యార్థినుల డిశ్చార్జ్
- నయం కాకముందే పాఠశాలకు తరలింపు
- ఖాకీల తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం

నాగర్‌కర్నూల్

నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఉయ్యాలవాడ సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 111 మంది విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌తో శనివారం రాత్రి అస్వస్థతకు గురయ్యారు. శనివారం సాయంత్రం స్నాక్స్ రూపంలో క్యాబేజీతో పకోడీలు ఇచ్చారు. తర్వాత రాత్రి క్యాబేజీ కూరతోపాటు పకోడీ, పెరుగుతో భోజనం చేసిన విద్యార్థినులు ఒక్కొక్కరుగా కడుపునొప్పి, వాంతులతో ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం సిబ్బందికి చెప్పినా ట్యా బ్లెట్లు వేసి కొద్దిమందిని దవాఖానకు తరలించి నిర్లక్ష్యం చేశారు. - మిగతా2లో

## 42 బీసీ రిజర్వేషన్లలో 10 ముస్లింలకు పంచుతామంటే జరిగేది యుద్ధమే




## కన్నకుమార్తెపై తండ్రి లైంగిక దాడి

నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి, జులై 27 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మరికల్ లో దారుణ ఘటన ఒకటి అలస్యంగా వెలుగులోకి వచ్చింది. మరికల్ మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన పదేళ్ల బాలిక ఐదవ తరగతి చదువుతోంది. ఈనెల 25 వ తేదీన పాఠశాల ముఖ్య గాని ఇంట్లో హెూం వర్క్ చేసుకుంటుండగా తండ్రి అప్పుడే ఇంటికి వచ్చాడు. మిగతా కుటుంబ సభ్యులు వివిధ పనుల కోసం బయటకు వెళ్లగా ఒంటరిగా ఉన్న కూతురుపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికకు రక్తస్రావం కావడంతో అతడు పరారీ అయ్యాడు. తల్లి,కుటుంబ సభ్యులు బాధిత బాలికను వైద్యం కోసం ఈనెల 26 న ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వారి సూచన మేరకు బాలికను మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లాగా బాలికపై అత్యాచారం జరిగినట్లు వైద్యులు గుర్తించారు . విషయాన్ని పోలీస్ కంట్రోల్ రూమ్ కు తెలియజేయడంతో సమాచారం అందుకున్న మరికల్ ఎస్ఐ హుటాహుటిన గ్రామానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాము తెలిపారు.



# 42 బీసీ రిజర్వేషన్లలో 10 ముస్లింలకు పంచుతామంటే జరిగేది యుద్ధమే

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణ**

**వనపర్తి ప్రతినిధి, జులై 27 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన బీసీలకు 42 రిజర్వేషన్లపై బిజెపి కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తుందని బీసీల 42 రిజర్వేషన్లలో ముస్లింలకు 10 ఇవ్వడం బిజెపి పార్టీ వ్యతిరేకిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణలు తెలిపారు. ఆదివారం లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి సమన్వయంతో వనపర్తి నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గద్వాల మీదుగా జిల్లా కేంద్రానికి చేరుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావుకి మర్రి కుంట ఎకో పార్కు దగ్గర జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. చత్రపతి శివాజీ చౌరస్తాలో పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణమ్మ మాజీ ఎంపీ పోతుగంటి రాములు, ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు నారాయణను భారీ క్రేన్ ద్వారా గజమాలతో స్వాగతించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పాల్గొన్నారు. ముఖ్యఅతిథి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వేలాదిమంది చదువుకున్న యువత నిరుద్యోగులుగా నోటిఫికేషన్ల కొరకు జాబ్ మేళాల కొరకై పట్టాలు చేత పట్టుకుని తిరుగుతున్నారని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటిదాకా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్కూల్ కాలేజీలలో గంజాయి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరకడం వల్ల యువత పెడదారి పడుతున్నారని డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి యువకులను మాదక దవ్యాలకు బానిసలుగా చేసి రాష్ట్రాన్ని మాదకద్రవ్య తెలంగాణగా మారుస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల జాగీర్ కాదని పార్లమెంట్లో తెలంగాణ బిల్లు సమయంలో టిఆర్ఎస్ పార్టీకున్న ఇద్దరి ఎంపీలు కూడా ఓటింగ్లో పాల్గొనలేదని కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ లేకునా బిజెపి పార్టీ సంపూర్ణ మద్దతుతోనే బిల్లు పాస్ అయి తెలంగాణ రాష్ట్ర




ఆవిర్భవించిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహం చేశారని టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ప్రజలు బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల అవినీతిరహిత పాలన వికసిత్ భారత్ లక్ష్యాన్ని గడపగడపకు తెలియజేసి స్థానిక ఎన్నికల్లో బిజెపికి ఘన విజయం సాధించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన బీసీలకు 42% రిజర్వేషన్లపై బిజెపి కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తుందని బీసీల 42% రిజర్వేషన్లలో ముస్లింలకు 10%ఇవ్వడం బిజెపి పార్టీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రిజర్వేషన్ ఇస్తేనే హైకోర్టు కొట్టి వేసిందని రాబోయే డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వంలో ముస్లింలను కలపకుండా 42% రిజర్వేషన్ కేవలం బీసీలకే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు మాజీ మంత్రి డీకే అరుణమ్మ మాట్లాడుతూ పేద ప్రజలు ఆర్థికంగా ఎదగాలని ఆర్థికంగా ఎదిగిన రోజే పేదరికం పోయి ఆర్థిక సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ లక్ష్యంతో పేదలకు మహిళలకు యువకులకు రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యారంగం వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పట్టణాలతో సమానంగా గ్రామాల అభివృద్ధిని కూడా అత్యధిక కేటాయిస్తున్నారని కరోనా సమయంలో 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఐదు కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నారని ప్రతి రైతుకుపీఎం కిసాన్ సన్మానిది ఆరు వేలు ఇస్తూ చరిత్రలోనే అత్యధికంగా రైతులకు మద్దతు ధర 2360, ఎరువులకు ఇచ్చే సబ్సిడీతో ప్రతి రైతుకు ఎకరానికి 21000 వేల రూపాయల సాయం నరేంద్ర మోడీ అందిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ విషయాలను ప్రతి కార్యకర్త ప్రతి రైతుకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఉందని వాక్యానించారు. ఏ గ్రామానికి పోయిన ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని తెలంగాణలో కూడా బిజెపి అధికారంలో రావాలని ప్రజలనుకుంటున్నారని దానికి బీజం వేయాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్లు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ జిల్లా పరిషత్ చైర్మన్ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ లను అత్యధికంగా బిజెపి గెలవాలని పిలుపునిచ్చారు. పదేండ్ల అవినీతి టిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించారని 421 హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలైనా మాటలు తప్ప రేవంత్ చేతల్లో లేదని రెండు వేల పెన్షన్ 4000, ప్రతి ఆడబిడ్డకు 2500, కళ్యాణ లక్ష్మి స్కీం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం నిరుద్యోగ యువతకు ప్రతినెల 4 నిరుద్యోగ భృతి డిగ్రీ చదివే అమ్మాయిలకు ఉచిత స్కూటీ ఎస్సీ ఎస్టీలకు అధిక శాతం నిధులు ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు, పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, మాజీ శాసనసభ్యులు డా.రావుల రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, గౌని హేమారెడ్డి, మోర్చాల రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం జ్యోతి రమణ చిత్తారి ప్రభాకర్ కదిరే మధు అలివేలమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ జిల్లా నాయకులు సుమిత్రమ్మ కుమారస్వామి వెంకటేశ్వర రెడ్డి బాశెట్టి శ్రీను సీతారాములు పెద్దిరాజు బోయల రాము శివారెడ్డి తిరుమలేష్ బాబురావు రాఘవేందర్ గౌడ్ అశ్విని రాధా ఎండి ఖలీల్ రవి నాయక్ ప్రవీణ్ కుమార్ రాజశేఖర్ గౌడ్ వెంకటేష్ తిరుపతిరెడ్డి చెన్నయ్య బుచ్చిబాబు గౌడ్ నాగరాజు క్రాంతి నాయుడు బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు అస్వస్థత

-మొదటిపేజీ తరువాయి

ఆదివారం కావడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకోవడంతో ఫుడ్ పాయిజన్ అయినట్లు తెలిసింది. దీంతో చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న తల్లిదండ్రులకు తెలియడంతో వారే వచ్చి స్వయంగా 108 అంబులెన్స్కు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది స్పందించారు. అప్పటికే దాదాపు ఒక్కొక్కరుగా శనివారం రాత్రి వరకు 79 మంది వరకు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వారందనీ నాగర్కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించారు. వైద్యం అందించిన డాక్టర్లు అందులో 12 మంది విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉండడంతో డిశ్చార్జ్ చేశారు. మిగతావారికి రాత్రంగా చికిత్స అందించారు. ఒక్కో మంచంపై ఇద్దరు, ముగ్గురు విద్యార్థినులను పడుకోబెట్టి 67మందికి సైలైన్లు ఎక్కించి ఫుడ్ ఫాయిజన్ విష యం బకటకు పొక్కకుండా వైద్యం చేశారు. తల్లిదండ్రులు దవాఖానకు పరుగులు పెట్టారు.

చికిత్స అందిస్తుండగానే మరో 50మంది విద్యార్థినులు రెండు 108 అంబులెన్స్ ల్లో కడుపునొప్పి, వాంతులతో దవాఖానకు చేరుకున్నా రు. దీంతో దవాఖానలో బెడ్లు లేక ఒకే మంచంపై ఇద్దరు ముగ్గరిని కూర్చోబెట్టి వైద్యం చేశారు. విద్యార్థినులను చూసేందుకు వచ్చిన తల్లిదండ్రులను పోలీసులు అడ్డుకున్నారు. కాగా, మధ్యాహ్నం ఒంటి గంటలోపే అస్వస్థతకు గురైన విద్యార్థినులకు నయం కాకపోయినా డిశ్చార్జ్ చేసి పాఠశాలకు పంపించారు. కేవలం ఐదుగురు విద్యార్థినులను మాత్రమే దవాఖానలో ఉంచారు.

**పోలీసుల అత్యుత్సాహం..**

మాజీ మంత్రులు హరీష్రావు, లక్ష్మారెడ్డి, నాగం జనార్దన్రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్రెడ్డి, గువ్వల బాలరాజు విద్యార్థినులను పరామర్శించడానికి వస్తున్నారని తెలుసుకున్న అధికార యంత్రాంగం హైడ్రామా సృష్టించారు. ఓ గేటు నుంచి నాగం జనార్దన్రెడ్డి దవాఖాన లోపలికి వెళ్తుండగా, మరో దారి నుంచి విద్యార్థినులను 102 అమ్మ ఒడి వాహనంలో బలవంతంగా పాఠశాలకు తరలించారు. చాలా మంది విద్యార్థినులకు నయం కాకముందే ఒకే వాహనంలో దాదాపు 15 నుంచి 20 మందిని పాఠశాలకు తరలించారు. ఈ విషయంలో పోలీసులు అత్యుత్సాహం చూపారు. దగ్గరుండి మరీ విద్యార్థినులను 102 అంబులెన్స్లో పంపించడంపై తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. తమ పిల్లలను కూడా చూసుకోనివ్వకుండా, దవాఖానకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై మండిపడ్డారు. నాగం పరామర్శకకు వెళ్లిన సమయంలో కేవలం ఐదుగురు విద్యార్థినులు మాత్రమే చికిత్స పొందుతున్నట్లుగా, అందరికీ నయమైనట్లు చిత్రీకరించారు. మీడియాను సైతం విద్యార్థినులను కలవనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక పోలీసులు కాకుండా డివిజన్లోని పలు స్టేషన్ల నుంచి పోలీసులను రప్పించి దవాఖానకు వెళ్లే అన్నిదారుల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో వివిధ పత్రికలు, ఛానళ్లకు సంబంధించి జర్నలిస్టులు రావడంతో వారిని లోపలికి వెళ్లనివ్వలేదు.

# మఖ్తల్ మండల బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం విజయవంతం

రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ జెండా ఎగరడం
ఖాయం: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 27 (ప్రజా జ్యోతి):** పదేళ్లుగా కేసీఆర్ నేతృత్వంలో మనం చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్క కార్యకర్త సమయస్పూర్తితో ప్రజల దృష్టికి తీసుకువెళ్లి రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ జండాను ఎగరవేయడమే లక్ష్యంగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని ద్వారక ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు చిన్న హనుమంతు అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ మఖ్తల్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి మాజీ శాసనసభ్యులు చిట్టెం రామోహన్ రెడ్డి ఆయన సతీమణి చిట్టెం.సుచరిత,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు చిట్టెం రామోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గెలుపు పై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. తాను 20 ఏండ్ల నుండి రాజకీయం ప్రారంభించానని 1999 వరకు రాజకీయంలో తన తండ్రి వెంట ఉన్నానని, మఖ్తల్ కు మంత్రి పదవి వస్తె నియోజకవర్గంలో అభివృధి కనబడడం లేదని తనకు స్వార్థం లేదనీ తాను బ్రతికి పది మంది బ్రతుకులో తాను ఉండాలని కోరుకుంటానన్నారు. కేసీఆర్ వచ్చాక మఖ్తల్ నియోజకవర్గంలో 41 గ్రామపంచాయతీలు 3 మున్సిపాలిటీలు సాధించామని, రాష్ట్రంలో కేసిఆర్ హాయంలో 1000 రెసిడెన్షియల్ స్కూల్ లు తెచ్చారని మంత్రి వాకిటి శ్రీహరి మఖ్తల్ లో స్కూల్ లకు స్వంత భవనాలు తీసుకురావాలన్నారు. 20 ఏండ్లు తన జీవితం పోగొట్టుకొని ప్రజలకు సేవచేసేందుకే వచ్చానని రేపు రాబోయే స్థానిక ఎన్నికల్లో మన గ్రామాలలో గత కెసిఆర్ ప్రభుత్వంలో చేసినటువంటి సంక్షేమ పథకాలు కానీ చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేసి నిబద్ధతతో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త గెలుపు కోసం పాటు పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సగరుల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూలై 27 (ప్రజా జ్యోతి):** సగరుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తానని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సగరుల జిల్లా కమిటీ ఎన్నికలలో నూతన ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ తో పాటు కమిటీ సభ్యులను వారు పుష్ప గుచ్చాలతో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గం లో సగరులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని జిల్లా గ్రంథాలయ అధ్యక్షునిగా గోవర్ధన సాగర్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చీర్ల చందర్, పలువురు కౌన్సిలర్లను, నాయకులకు సముచిత స్థానాలు కల్పించి గౌరవిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సగరులకు గౌరవం దక్కిందని, అలాగే నేడు తిరిగి ఆ గౌరవం సగరులందరూ పొందుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. గడిచిన పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో సగరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో అన్ని కులాలకు సంబంధించిన ఇబ్బందులను నేరుగా చూశారని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగనన ప్రాతిపదికన సగరులకు దక్కాల్సిన అన్ని రకాల పదవులు దక్కుతాయని ఆయన అన్నారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలోని సగరుల సమస్యలను తాను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని, కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు వనపర్తి మినీ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై సగరుడి విగ్రహావిష్కరణ చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాల అందిస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్, రాష్ట్ర సగర సంగం అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్ఫి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహా సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర్, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పాన్గల్ మండల్ బిఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్, తదితరులు పాల్గొన్నారు

## ఐక్యతతోనే బీసీల హక్కులు సాధ్యం



**కల్వకుర్తి, జూలై 26 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో బీసీ కమ్యూనిటీ భవనంలో బీసీ సంఘం నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం పైగా ఉన్న బిసిలు ఉన్నామని గుర్తు చేశారు, కేవలం ఆర్థిక అంశాలకు సంబంధించిన ప్రశ్న కాదు, సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో బిసిల అస్తిత్వాన్ని తెలుపుతుందన్నారు. ఆత్మ గౌరవానికి అన్ని రంగాలలో ప్రాతినిధ్యం కోసం డిమాండ్ చేసే ప్రశ్నించే గొంతుక బీసీ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు,గౌరవం అనేది సంపదలతో వచ్చేది కాదు కాదన్నారు. సామాజిక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వివక్షతో, వెలివేతలతో కూడుకొని ఉందని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దళితులపై కొడివండ్లతో దాడి

పొలం గెట్టు ఎందుకు పారతో నరికినారు అని అడిగిన దళితులపై దాడి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూలై 27:** దళితులపై కొడివండ్లతో దాడి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం,పెద్దతంద్రపాడు గ్రామానికి చెందిన నిరుపేద దళితులు కొంకల గ్రామ శివారులో ఉన్న పొలం ప్రక్కన ఇడిగా కులానికి చెందిన 8 మంది వ్యక్తులు అన్యాయంగా దళితుల పొలం గెట్టును నరకడంతో ఎందుకు మా పోలం గెట్టు నరికారని అడుగగా ముగ్గురు వ్యక్తులపై తీవ్రంగా దళితుల పై కొడవండ్లతో దాడి చేసి చంపచూసారు ఇడిగా కులానికి చెందిన వ్యక్తులు పై పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలి ఎందుకంటే మా పొలం గెట్టు నరకడమే కకుండా మల్ల మా మీదికే కోడివండ్లతో దాడి చేయడం ఏమిటి.

## టియుడబ్ల్యూజె(ఐ జే యు) వనపర్తి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా లీగల్ సెల్ కన్వీనర్ గా ఫారుక్ పటేల్



**వనపర్తి టౌన్, జూలై 27 (ప్రజా జ్యోతి):** టియుడబ్ల్యూజె (ఐ జే యు) తృతీయ మహాసభలో వనపర్తి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా లీగల్ సెల్ కన్వీనర్ ఫారుక్ పటేల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించినతృతీయ మహా సభలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్, వనపర్తి జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు డి. మాధవరావు, సీనియర్ పాత్రికేయులు మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి, ఎలక్ట్రానిక్ మీడియా మాజీ ట్రెజరర్ ఖాజా రియాజుద్దీన్ అలియాస్ మతిన్ అధ్వర్యంలో ఫరూక్ పటేల్ ను వనపర్తి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా లీగల్ సెల్ కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫారూక్ పటేల్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, పరిష్కరించేందుకు తోడ్పాటునిస్తామని హామీ ఇచ్చారు.

# స్థానిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలి

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

**పెబ్బేరు జూలై 27 ప్రజా జ్యోతి** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు సూచించారు.వనపర్తి జిల్లా అధ్యక్షుడు నారాయణ నాయుడు,పెబ్బేర్ మండల అధ్యక్షుడు క్రాంతి నాయుడు, వేమారెడ్డి ఆధ్వర్యంలో కర్నూల్ బైపాస్ నుంచి సుభాష్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.సుభాష్ చౌరస్తాలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షుడు రామచందరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలని బిజెపి సిద్ధాంతాలు మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు, స్థానిక ఎన్నికలలో బిజెపి గెలిపే లక్ష్యంగా పార్టీ నాయకులు తగిన ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ నాయుడు,బిజెపి నాయకులు,భరత్ కుమార్,అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి,లోనాథ్ రెడ్డి, అనుజ్ఞా రెడ్డి,సబిరెడ్డి వెంకట్రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, బిజెపి మాజీ టౌన్ అధ్యక్షుడు,కంచ అంజనేయులు,మాజీ మండల అధ్యక్షుడు, జంగభగవంతు యాదవ్, ముకుంద నాయుడు పట్టణ,గ్రామ బిజెపి నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు అన్యాయంకు ఒడికడుతున్న ప్రభుత్వం

**రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 27 జూలై ( ప్రజా జ్యోతి)** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు ఇచ్చే పరిహారం న్యాయంగా లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ అన్నారు.. ఆదివారం రోజు జిల్లా కేంద్రంలో గత 12 రోజులుగా జరుగుతున్న భూనిర్వాసితుల రిలే దీక్షలకు ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ఎకరముకు 14 లక్షల రూపాయలు ఆమోద యోగ్యం కాదనీ రైతులు ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోకుండా బలవంతం భూసేకరణ చేయడం మంచిది కాదన్నారు. ప్రభుత్వము దయతో కాదు రైతు రావాల్సింది చట్టం ప్రకారం చెల్లించాలన్నారు. జి ఓ నెం 69 ప్రకారం ఈ ప్రాజెక్టు ను పోరాడి సాధించుకున్నాం జిల్లాని పోరాడి సాధించుకున్నామన్నారు. పోరాటం మన ప్రాంత వాసులకు కొత్త కాదన్నారు .అయితే పాలకులు చిత్తశుద్ధితో న్యాయం చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ మనవాడే ఉన్నప్పటికి రైతుకు మేలు జరగక పోతే ఉద్యమమే శరణ్యమన్నారు. రైతులు ఐక్యంగా ఉద్యమిస్తే ఎంత మొండి ప్రభుత్వం ఉన్నా దిగిరాక తప్పదన్నారు. నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్మాణం ఖర్చు 4500 కోట్ల కాంట్రాక్టర్ల మేలు కోసం ప్రాజెక్ట్ ఖర్చు 10 వేల కోట్లకు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధపడే అవకాశం ఉంది కాని రతుకు ఏకరముకు 30 లక్షలు ఇచ్చినా 600 కోట్లు మాత్రమే ఖర్చు అవుతుందన్నారు . భూనిర్వాసితుల విషయం లో ప్రభుత్వ పెద్దలు పెద్ద మనసుతో ఉండాల్సింది పోయి పంతం కు పోవడం రైతును ప్రలోభలకు గురిచేయడం,ఆర్ డి ఓ స్థాయి అధికారి చేత బెదిరించడం



మంచిదికాదన్నారు. రైతులు సంతోషంతో సంతకాలు పెట్టాలి కానీ పాలకులు కల్పిస్తున్న పరిస్థితి వలన దుఃఖంతో భయంతో కన్నీళ్లతో రైతుల చేత సంతకాలు పెట్టించుకోవడం బాధకరమన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ..రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్న విషయం గుర్తేరుగాలన్నారు. ప్రాజెక్టు నీళ్లు వచ్చిన తరవాత 3నుంచి 4 రెట్లు భూమి ధర పెరిగే అవకాశం ఉందన్నారు. భునిర్వాసితుల బతుకులు అభద్రభావంలోకి నెట్టొద్దన్నారు. ఇచ్చే పరిహారంతో భూమికి భూమి కొనుకునే ధైర్యం రైతుకు కల్గినపుడు మాత్రమే ప్రాజెక్ట్ కు భూములు సంతోషం గా ఇస్తారన్నారు. 13 వ రోజు చేరుకున్న భూనిర్వాసితుల రిలే దీక్షల్లో భూనిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జీ వెంకట్రామిరెడ్డి అధ్యక్షులు మశ్చెంధర్ ఉపాధ్యక్షులు ధర్మ రాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ జిల్లా కార్యదర్శి బాల్ రాం కానుకుర్తి గ్రామ మాజి సర్పంచ్ భీమ్ రెడ్డి మాట్లాడారు.13వ రోజు రిలే దీక్షలలో కానుకూర్తి ,మల్రెడ్డిపల్లి గ్రామ భూనిర్వాసితులు కూర్చున్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తా

**టి యు డబ్ల్యూ జే ఐ జేయు మండల అధ్యక్షులు ఎండి జహీర్**

**కల్వకుర్తి జూలై 27 (ప్రజా జ్యోతి):** జర్నలిస్టు సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని నూతన మండల అధ్యక్షుడు ఎండి జహీర్ అన్నారు. టి యు డబ్ల్యూ జె ఐ జే యు కల్వకుర్తి మండల అధ్యక్షునిగా జహీర్ ప్రధాన కార్యదర్శిగా బొల్లె రాజన్న, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం టీయుడబ్ల్యూజే ఐజేయు నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు విజయకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం మండల కమిటీని ఏకగ్రీవ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా జహీర్ ప్రధాన కార్యదర్శిగా బొల్లె రాజన్న, ఉపాధ్యక్షులుగా షఫీపూర్ రెహ్మాన్, కోశాధికారిగా బాల్ జంగయ్య, సహాయ కార్యదర్శిగా ముత్యాల నరేష్, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, నాని, అహ్మద్, ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా



ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ మోహన్, శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, నందు యూసుఫ్, శేఖర్,సమ్మద్, మజీద్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కల్వకుర్తి, జూలై 27 (ప్రజా జ్యోతి):** యువత స్వయం ఉపాధి రంగాల ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలో ని బొల్లంపల్లి చౌరస్తా ప్రక్కన నూతనంగా నిర్మి స్తున్న ఫంక్షన్ హాల్ కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు..యువత సోయం ఉపాధి ద్వారా ఆర్థికంగా పైకి ఎదగాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా ఉం టుందని అన్నారు.ఫంక్షనల్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించి శాలువాలతో సన్మానిం చారు.ఈ కార్య క్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా సంజీవ్ కుమార్ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతి రెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాజీ ఎంపీపీ జయప్రకాష్ కాంగ్రెస్ నాయకులు పర్వత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి మట్ట వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ అపర్ణ తిరు మల్ రావు మాజీ ఎంపిటిసి హనుమంత్ నాయ క్ నాయ కులు పుల్లయ్య శేఖర్ కృష్ణారెడ్డి శంకర్ నాయక్ ఎండి రషీద్ హరికిషన్ నాయక్ కార్తు రామ్ అరుణ్ నాయక్ ఆంజనే యులు లక్ష్మణ్ తిరు పతి రెడ్డి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కే ఎల్ ఐ డీ 82 కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కల్వకుర్తి, జూలై 27 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గుండాల సమీపంలో ఉన్న కే ఎల్ ఐ డీ 82 కాలువను కాంగ్రెస్ పార్టీ నాయ కులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ గత వారం రోజుల క్రింద కొల్లా పూర్ దగ్గర మంత్రి తో కలిసి సాగునీరును విడు దల చేసామని తెలిపారు.కాలువల గుండా ఉన్న ముళ్ళ చెట్లను తొలగించే కార్యక్రమం చేప ట్టా మని తెలిపారు.అతి తొందరలోనే సాగు నీరు మండలానికి చేరుతుందని రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్య క్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావి ళ్ళ ఉమా సంజీవ్ కుమార్, మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎండి అలీ ఎండి రషీద్, పుల్లయ్య, శేఖర్,హరి, కిషన్, అరుణ్ నాయక్, అంజయ్య, ఆంజనేయులు, రైతులు ఉన్నారు.

# మఖ్తల్ లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో ఆకస్మిక తనిఖీలు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 27 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్, బ్యాంకుల వద్ద రద్దీ గల ప్రధాన చౌరస్తాల్లో దొంగతనాలు నిర్మూలించడానికి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో నిఘా ఉంచి, ఫింగర్ ప్రింట్ డివైస్ తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ మఖ్తల్ బస్టాండ్,బ్యాంక్ ల వద్ద అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను, బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు అలాగే అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అలాగే బ్యాంకుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు డ్రా చేసుకోవడానికి మరియు అమౌంట్ డిపాజిట్ చేయడానికి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంకుల వద్ద దొంగలు మాట వేసి వెంట ఫాలో అయి దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని ఎస్సై గారు కోరారు. మఖ్తల్ పరిధిలో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీల్లో మఖ్తల్ పోలీసులు నరేష్, తిరుపతి పాల్గొన్నారు.

# చిరుత దాడిలో గాయపడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ జూలై 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం కొత్లాబాద్ గ్రామ శివారు లో శనివారం రాత్రి చిరుత పులి దాడిలో గాయపడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురిని ఆదివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరామర్శించి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. గొర్రెల కాపరి గొల్ల మైబన్న గ్రామానికి సమీపంలో శనివారం రాత్రి తన గొర్రెల మందను నిలిపి నిద్రించాడు. అర్ధ రాత్రి మందలో అలజడి కని పించడంతో గొర్రెల కాపరి పక్కనే ఉన్న రైతులు సత్యనారాయణ రెడ్డి, చెన్నారెడ్డి లను పిలిచాడు. అందరూ కలిసి బ్యాటరీ సహాయంతో మందలో పరిశీలించగా చిరుత పులి అప్పటికే నాలుగు గొర్రెలను చంపి వాటి రక్తాన్ని తాగి నిద్రిస్తుంది. ఈ ముగ్గురి మాటలకు చిరుత లేచి వారిపై దాడికి పాల్పడింది. ముగ్గురి కేకలతో గొర్ల అలజడికి చిరుత వెనక్కి తగ్గి గుట్టలోకి వెళ్లిపోయింది. గాయపడ్డ వారిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికే చిరుత సంచరించే ప్రదేశంలో అటవీ అధికారులు బోను ను ఏర్పాటు చేసి కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.

# నర్వలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి



**నర్వ జులై 27 ( ప్రజా జ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో ఆదివారం ఏపీజే అబ్దుల్ కలాం పదవ వర్ధంతి జరిపారు, ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సంతోషమ్మ, మరియు రిటైర్ డాక్టర్ కృష్ణయ్య, నివాళులు అర్పించారు ఇట్టి కార్యక్రమంలో ఏపీజే అబ్దుల్ కలాం గురించి టీచర్ రమేష్ మరియు డాక్టర్ కృష్ణయ్య, లు మాట్లాడుతూ కలాం చేసిన సేవలు గురించి ప్రసంగించారు ఇట్టి కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు సుధీర్, గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు ఐలప్ప యాదవ్, శ్రీనివాసరావు, ఖలీల్ అహ్మద్, మరియు ప్రసాద్ టైలర్ మౌలాలి మహమ్మద్, రఫీ. నీలాటి రాజు, వావిల వెంకటేశ్వర్ రెడ్డి, దాసరి కొండన్న బుక్కీ ఫర్ అయ్యన్న మాసన్న, దండు అజయ్, నరేష్ చికెన్ మౌలాలి, తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు15న పేరూరు ప్రభుత్వ పాఠశాల 75 వసంతాల వజ్రోత్సవ వేడుకలు ప్రారంభం...




**జనవరిలో సుమారు 2 వేల మందితో పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**ఈ వేడుకకు హాజరుకానున్న పలువురు ప్రముఖ రాజకీయ,విద్యావేత్తలు..**

**దేవరకద్ర జులై 27 ప్రజా జ్యోతి** పేరూరు జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభమై 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల వజ్రోత్సవ వేడుకలు నిర్వహించాలని పూర్వ విద్యార్థులు పూనుకున్నారు. దీనికి సంబంధించి కార్యచరణ ప్రారంభించారు. జనవరిలో సుమారు 2 వేల మంది పూర్వ విద్యార్థుల సమక్షంలో పాఠశాల వజ్రోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఇందుకు గాను ఆర్గనైజింగ్ కమిటీ రెండవ సమావేశం 60 మందితో ఆదివారం పేరూరు ప్రభుత్వ పాఠశాలలో జరిగింది.ఈ సమావేశంలో పలువురు ముఖ్య వక్తలు మాట్లాడుతూ...పాఠశాల వజ్రోత్సవ వేడుకలను ఆగస్టు 15వ తేదీ న ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుండి జనవరి వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ జనవరి నెలలో సుమారు 2 వేల మంది పూర్వ విద్యార్థులతో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ రాజకీయ, విద్యావేత్తలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్, తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం లను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు.ఈ వజ్రోత్సవ వేడుకలతో పాఠశాల అభివృద్ధితోపాటు, విద్యార్థుల భవిష్యత్తు కార్యచరణ రూపొందించి మన బడి ని మనం కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు సాగుదాం అని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించి పూర్వ విద్యార్థులందరూ పూర్తి సహాయ సహకారాలు అందించి ఉమ్మడి జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా అందరికీ ఆదర్శవంతంగా ఈ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరిపి విజయవంతం చేయాలని వారు కోరారు.

## పురాతన ఇండ్లు నీటి వాగు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎస్సై విజయ్ కుమార్



నారాయణపేట జిల్లా ప్రజాప్రతినిధి ప్రజాజ్యోతి జులై27: నారాయణపేట జిల్లా మద్దూర్ లో ఉన్న గ్రామ ప్రజలు సురక్షితంగా ఉండాలని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. నిర్విరామంగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు కాలువలు,చెరువులు తీరా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలిపారు.వాగులు కాల్వలు చెరువులు,పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముందస్తు జాగ్రత్త చర్యలు భాగంగా ప్రజలు,రైతులు, పశువుల కాపరులు చెరువు వాగు పర్వాహక ప్రాంతానికి చేపల వేటకు వెళ్లకుండా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అలాగే నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని,గ్రామాలలో ఉన్న ప్రజలు మట్టిమీద్దెలు, పురాతన ఇళ్లల్లో ఉన్న వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. భారీగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పై పురాతన ఇళ్లలో ఎవరు ఉండకుండా సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.